క్లుప్తంగా

రూ.1.03 కోట్లతో పార్కు నిర్మాణ పనులు



పార్కు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రాజాం: పట్టణంలోని బొబ్బిలి జంక్షన్ వద్ద జరుగుతున్న యర్రవాని చెరువు పార్కు నిర్మాణ పనులను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శుక్రవారం పరిశీలించారు. దాదాపు రూ.1.03 కోట్ల రాష్ట్ర బ్యుటీషియన్ డెవలప్‌మెంట్ నిధులతో ఈ పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పనుల పూర్తికి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, యూత్ కన్వీనర్ వంజరాపు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, ఏఈలు పి.వెంకట్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్‌గా పద్మ



ఎంపీడీవోకు తన నియామకపత్రం అందజేస్తున్న పద్మ

రేగిడి: స్వచ్ఛభారత్ మిషన్ మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్‌గా వనసలవలస గ్రామానికి చెందిన సీహెచ్ పద్మ నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగమణిని ఆమె కలిసి, తన నియామకపత్రాన్ని అందజేశారు. సాక్షరభారత్‌లో పని చేసిన సిబ్బందిని 2018లో టీడీపీ తొలగించిందని, అప్పట్లో ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఆ సమస్యను తీసుకువెళ్లగా, ఆయన హామీ ఇచ్చారని పద్మ తెలిపారు. ఆయన సీఎం అయిన తర్వాత తమను మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్లుగా నియమించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేస్తామని, గ్రామాల్లో తాగునీటి వనరులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారిస్తామన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: సీఎంఆర్ఎఫ్(సీఎం సహాయ నిధి) పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెర్లాం మండలంలోని బూరిపేటకు చెందిన టి.సాంబశివరావు కుమార్తెకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షలు, రామభద్రపురం మండలంలోని కొండకెంగువకు చెందిన కె.షణ్ముఖసాయితేజకు మంజూరైన రూ.1.20 లక్షల నగదు విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.వేణుగోపాలనాయుడు, వైస్ ఎంపీపీ బి.ప్రసాద్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, వాహన మరమ్మతులు, కార్యాలయ నిర్మాణం కోసం గ్రోత్ సెంటర్‌లో స్థలం ఇప్పించాలని కోరుతూ బొబ్బిలి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

తండ్రిని గాయపరిచిన కొడుకు

రాజాం సిటీ: మండల పరిధి గార్రాజు చీపురుపల్లి గ్రామానికి చెందిన యాకాల ఎరకయ్యను ఆయన కుమారుడు ఈశ్వరరావు ఆస్తి తగాదాల్లో గాయపరిచినట్లు ఎస్సై రవికిరణ్ శుక్రవారం తెలిపారు. ఆస్తిని వాటా వేయలేదని ఆగ్రహించిన కుమారుడు తండ్రి తల, వీపుపై కర్రతో కొట్టి గాయపరిచాడు. ఫిర్యాదు మేరకు కుమారుడు ఈశ్వరరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. బాధితుడైన తండ్రి రాజాం సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు.

రూ.2.5 కోట్లతో అభివృద్ధి పనులు



పాతబొబ్బిలి చెరువు మ్యాపును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

బొబ్బిలి: స్థానిక పాతబొబ్బిలి అభివృద్ధికి రూ.2.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పాతబొబ్బిలిలో శుక్రవారం పర్యటించిన ఆయన ఇక్కడి చెరువును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం చెరువు మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సీహెచ్ రమేష్‌నాయుడు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈలు సురేష్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

కౌలురైతుకు ఆర్థిక వెన్నుదన్ను



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కౌలురైతులకు ఆర్థిక భరోసానిస్తోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా వారికి సాగుకు పెట్టుబడి సాయం అందిస్తోంది. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద కౌలురైతుల ఖాతాల్లో తొలి విడత నిధులు జమ చేసే కార్యక్రమంను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దీంతో సొంతభూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అటవీ, దేవాదాయ శాఖ భూములు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలురైతులు కూడా లబ్ధి పొందనున్నారు. దేశంలోనే తొలిసారి కౌలురైతుకు ఇలా సాగు సాయం అందుతుండడంతో జగనన్న సర్కారును రైతాంగం ప్రశంసిస్తోంది. రైతు పక్షపాతిగా, సంక్షేమ సారథిగా సీఎం జగనన్నను కీర్తిస్తోంది. -సాక్షి నెట్‌వర్క్.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. తొలిసారిగా కౌలురైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నగదు జమ చేశారు. నా బ్యాంకు ఖాతాలో రూ.7,500 డబ్బులు పడ్డాయి. మామూలు రైతుల లాగే మాకు కూడా సీఎం జగనన్న ఆర్థికసాయం అందిస్తుండడం చాలా ఆనందంగా ఉంది. -సీహెచ్ చంద్రశేఖరరావు, కౌలురైతు, అలజంగి, బొబ్బిలి మండలం.

గతంలో ఇబ్బందులు పడేవాళ్లం..



గతంలో ఏ ప్రభుత్వం నుంచి మాకు ఆర్థికసాయం అందక పోవడంతో వ్యవసాయం చేసేందుకు ఇబ్బందులు పడేవాళ్లం. మా ఊరులోని భూస్వాముల వద్ద పొలం కౌలుకు తీసుకుని, కష్టపడి వ్యవసాయం చేస్తున్నాను. ఒక్కోసారి పెట్టుబడికి అవస్థలు పడేవాణ్ణి. ఇప్పుడు సీఎం జగన్ పుణ్యమా అని, రైతు భరోసా పథకం కింద ఆర్థిక సాయం అందుతోంది. -బంకురు శంకరరావు, కౌలురైతు, పక్కి గ్రామం, బొబ్బిలి మండలం.

వ్యవసాయం సులువైంది..



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా అందిస్తున్న ఆర్థికసాయంతో వ్యవసాయం సులువైంది. ఒకప్పుడు సొంతభూమి ఉన్న వారికే పథకం వర్తించేది.. ఇప్పుడు కౌలురైతులకు కూడా ఆర్థికసాయం చేసి, సాగుపై కౌతురైతుకు ఉన్న బెంగను తీర్చారు. -శాసుబిల్లి జనార్ధన్, కౌలురైతు, ఉప్పర్నాయుడువలస, రేగిడి మండలం.

చాలా ఆనందంగా ఉంది..



గతంలో కూడా మాకు కౌలు రైతు సాయం అందింది. ప్రతీ ఏడాది ఎటువంటి ఆటంకం లేకుండా సీసీఆర్‌సీ (సాగు హక్కుదారు) పత్రాలు ఇచ్చి, వైఎస్సార్ రైతు భరోసా పథకం అందిస్తున్నారు. ఈ ఏడాది కూడా రైతు భరోసా పథకంతో పాటు బ్యాంకు రుణాలు కూడా అందాయి. -నక్క నరేంద్ర, కౌలురైతు, బొద్దాం.

గతంలో ఎవరూ ఇలా సాయం చేయలేదు..



మా బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా వైఎస్సార్ రైతు భరోసా పథకం నగదు జమ అవుతోంది. గతంలో ఇటువంటి సాయం ఎవరూ చేయలేదు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పార్టీల వివక్ష లేకుండా ఈ నగదు అందడం చాలా సంతోషంగా ఉంది. -రెడ్డి సింహాచలం, కౌలురైతు, రాజాం.

ప్రభుత్వం ఆదుకుంటోంది..



జగనన్న ప్రభుత్వం కౌలురైతులను ఆదుకుంటుండడం ఆనందంగా ఉంది. గతంలోని ఏ ప్రభుత్వమూ తమ బాగోగులు పట్టించుకోలేదు. ఇప్పుడు జగనన్న ప్రభుత్వం వ్యవసాయానికి ఆర్థిక సాయం చేసి, మంచి ప్రభుత్వంగా ప్రజల్లో గుర్తింపు పొందుతోంది. నా బ్యాంకు ఖాతాలో కూడా రూ.7,500 వేశారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు. -ఎనుగింటి రాముడమ్మ, మహిళా కౌలురైతు, రేగిడి.

సాగు భయం పోయింది..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా అందిస్తున్న పెట్టుబడి సాయంతో గతంలో ఉన్న సాగు భయం పోయింది. విడతల వారీగా సీఎం జగనన్న అందిస్తున్న సాయంతో వ్యవసాయ పెట్టుబడులు పెట్టుకోగలుగుతున్నాం. గతంలోని ఏ ప్రభుత్వమూ ఇంతలా కౌలు రైతులకు సాయం చేసిన దాఖలాలు లేవు. సీఎం జగనన్నే మళ్లీ మళ్లీ సీఎం కావాలి. -తెంటు కృష్ణ, కౌలురైతు, చినభీమవరం, బాడంగి మండలం.

కొత్తగా మరో 202 మందికి పింఛన్లు

● ఎమ్మెల్యే కంబాల జోగులు



కొత్తగా పింఛన్ మంజూరైన వారికి పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మరో 202 మంది అర్హులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కొత్తగా పెంఛన్లు మంజూరైన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్ నగదు అందజేశారు. దరఖాస్తు చేసు కున్న 202 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని, తొలి విడతలో 98 మందికి, మలివిడతలో మిగిలిన 104 మందికి కొత్త పింఛన్ నగదు అందజేస్తామన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ఆ పార్టీకి చెందిన జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వారికే పెన్షన్లు ఇచ్చేవారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. దీంతో పాటు లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డీబీటీ విధానం ద్వారా పథకాల నగదు వేస్తుండడంతో అవినీతి లేదన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, రాజాం జేసీఎస్ కన్వీనర్ కె.సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు పాల్గొన్నారు.

ఇంకుడుగుంతల నిర్మాణంపై దృష్టి సారించాలి



సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

తెర్లాం: జగనన్న కాలనీ లేఅవుట్లలో పూర్తయిన ఇళ్ల నిర్మాణాల వద్ద ఇంకుడుగుంతల నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీడీవో శంబంగి రామకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమైన ఆయన గృహనిర్మాణాలు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలపై సమీక్షించారు. భూగర్భజలం పరిరక్షణకు ప్రతీ ఇంటి వద్ద ఇంకుడుగుంత ఉండేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. దీనికి అవసరమైన నిధులను ప్రభుత్వమే మంజూరు చేస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణాలను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా భూముల రీసర్వే



వీఆర్‌వోలకు సూచనలిస్తున్న తహసీల్దార్ అజురఫీజాన్

బాడంగి: భూముల రీసర్వేను సక్రమంగా చేపట్టాలని తహసీల్దార్ అజురఫీజాన్ సూచించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌వోలతో సమావేశమైన ఆయన కొన్ని వందల ఏళ్లుగా రైతు మధ్య నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం కొత్తగా రీసర్వే చేపట్టిందని, వీఆర్‌వోలు, సర్వేయర్లు మరింత బాధ్యతతో పనిచేసి, సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. రైతుల సమక్షంలో సర్వే, హద్దురాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. భూమిశిస్తు, సీటితీరువా వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఓటరు జాబితా రూపొందించడంలో కూడా ఎన్నికల కమిషనర్ ఆదేశాలు పాటించాలని తెలిపారు. సమావేశంలో హెచ్‌డీటీ చిన్నంనాయుడు, ఎంఆర్ఐ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

బొబ్బిలి: స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవన నిర్మాణానికి మంజూరైన రూ.31.20 కోట్లను త్వరగా విడుదలయ్యేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంటి గోపాల కృష్ణశర్మ, తమ్మిరెడ్డి దామోదరరావు కలిసి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శుక్రవారం వారు కలిసి, కోర్టు భవన నిర్మాణం ఆలస్యమవుతున్న కారణంగా పడుతున్న ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె.ప్రసాదరావు, ఎ.సూర్యనారాయణ, డి.అప్పలరాజు, ఆర్.ప్రసాదరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● ఠంఛన్‌గా పింఛన్ల పంపిణీ



బాడంగిలో కొత్తగా పింఛను మంజూరైన వారికి నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ రామారావు



వంగర: పింఛన్ ఇచ్చేందుకు వృద్ధుడితో బయోమెట్రిక్ వేయిస్తున్న వలంటీర్



రేగిడి: సంకిలిలో కొత్త పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ పట్టాభి, మండల విప్ శ్రీనివాసరావు



రాజాం: లక్ష్మీపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వలంటీర్

వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం కింద అర్హులైన వారందరికీ శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు. వేకువజాము 5:30 గంటల నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి, పింఛన్ నగదు అందజేశారు. రాజాం మండలంలో 96 శాతం, వంగర మండలంలో 94 శాతం, బాడంగి మండలంలో 85 శాతం మేర పెన్షన్ల పంపిణీ జరిగినట్లు ఆయా మండలాల అధికారులు పేర్కొన్నారు. గతంలోని టీడీపీ హయాంలో లాగా కాకుండా ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలనలో ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తుండడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. -సాక్షి నెట్‌వర్క్

గడప గడపకూ 'సంక్షేమ' ఫలాలు



బాడంగి: ముగడలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి



సంతకవిటి: అక్కరాపల్లిలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు

సంతకవిటి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే గడప గడపకూ సంక్షేమ ఫలాలు(పథకాలు) అందుతున్నాయని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని అక్కరాపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు.అలాగే ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతీ ఇంటికి వైఎస్సార్ సీపీ ద్వారా జరిగిన లబ్ధిని గణాంకాలతో వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. గతంలో టీడీపీ హయాంలో ప్రజలకు ఏం మేలు చేశారో ఆ పార్టీ నాయకులే చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పుడు మాత్రం అలా కాదని, వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలు పొందుతున్న పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని నేరుగా ఇంటింటికీ వెళ్లి, చెప్పే స్థితిలో మేమున్నామన్నారు. అప్పటి పాలనకు, ఇప్పటి పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలే గమనించాలన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగనన్నదేనన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి, సంక్షేమ పాలన కొనసాగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షుడు ఎస్.జగన్ మోహన్‌రావు, ఎంపీపీ ఎస్.మంజు, సర్పంచ్ వి.ధనలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కె.రమణమూర్తి, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

98శాతం హామీలు అమలు: ఎమ్మెల్యే శంబంగి

బాడంగి: ఎన్నికల మేనిఫెస్టోలోని 98 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముగడ, న్యూకాలనీల్లో శుక్రవారం పర్యటించిన ఎమ్మెల్యేకు ఆయా ప్రాంతాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో ముగడ గ్రామస్తులు కొల్లావారి గోర్జి నుంచి జగనన్న కాలనీకి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఓ వైపు అభివృద్ధి పనులు చేపడుతూనే మరోవైపు నిరంతరాయంగా సంక్షేమ పథకాలు అమలుచేయడం జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు అందిస్తున్న ఘనత జగనన్న సర్కారుకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షుడు ఎస్.వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ పి.రామారావు, జేసీఎస్ కన్వీనర్ ఎం.శంకరరావు, కార్యదర్శి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు



రామభద్రపురం: శ్రీరామ్‌నగర్ కాలనీలో పింఛన్ల ధ్రువీకరణపత్రాలు పరిశీలిస్తున్న ఎంపీడీవోరమామణి

రామభద్రపురం: అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ రమామణి అన్నారు. స్థానిక శ్రీరామ్‌నగర్ కాలనీలో కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హత పత్రాలు, పింఛన్ ధ్రువీకరణ పత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వెంకటరమణ, ఎంఈవో తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని నందిగాం గ్రామ సచివాలయంలో కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హత పత్రాలతో పాటు పింఛన్ ధ్రువీకరణ పత్రాలను ఎంపీడీవో శంబంగి రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. అర్హులందరికీ ప్రభుత్వం తప్పకుండా పింఛన్ అందజేస్తుందన్నారు.

స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి



శిక్షణార్థులకు టూల్ కిట్లు అందజేస్తున్న జేసీ మయూర్ అశోక్

రాజాం: యువత స్వయం ఉపాధిపై దృష్టిసారిస్తే ఆర్థికంగా బలోపేతం కావొచ్చని జేసీ మయూర్ అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న నైరేడ్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ శిక్షణ పొందుతున్న యువతీ,యువకుల వద్ద నుంచి శిక్షణ, ఉపాధి అవకాశాలపై వివరాలు సేకరించారు. రిఫ్రిజేషన్ మెకానిజానికి బయట ఎంతో డిమాండ్ ఉందని, శిక్షణ పొందిన యువతీ యువకులు తమ నైపుణ్యాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జీఎంఆర్‌వీఎఫ్ జనరల్ మేనేజర్ కె.జయకుమార్, నైరేడ్ డైరెక్టర్ శశిధర్, అసోషియేటివ్ మేనేజర్ సి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'శ్రావణ' పూజలు



రేగిడి: దేవుదళ గీతాశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

రేగిడి: మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణ శుక్రవారం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో ఆలయాలకు చేరుకున్న మహిళలు శ్రావణలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండి, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నారు.

రాజాం సిటీ: శ్రావణమాసం పురస్కరించుకుని, స్థానిక పట్టణంలోని బస్టాండ్ ఆవరణలోని నవదుర్గ ఆలయం, గాయత్రి కాలనీలోని గాయత్రిదేవి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

రామభద్రపురం: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో శ్రావణ శుక్రవారం పూజలు చేశారు. వేకువజామున తలంటు స్నానం చేసి, ఆలయాలు, ఇళ్లల్లో మహిళలు కుంకుమపూజలు, ప్రత్యేకాభిషేకాలు చేశారు. మూడో శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీంతో అన్ని చోట్ల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

బొబ్బిలి: స్థానిక బైపాస్ రోడ్డులోని దాడితల్లి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహికవ్రతాలు చేసి, దైవం పట్ల తమకున్న భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

పక్కాగా డ్రైడే పాటించాలి

తెర్లాం: మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో ప్రతీ శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, ఈవోపీఆర్‌డీ రాంబాబు సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పలు వీధుల్లో ఉన్న మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం కాలువలు, కాలువల పరిసరాల్లో దోమల మందు స్ప్రే చేయించారు. ప్రతీ ఇంటి వద్ద ఉన్న గోశాలు, పరిసరాలతో పాటు టైర్లు, పనికిరాని వస్తువులు, పాత్రలు, కొబ్బరిబోండాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వాటిల్లో ఉండే నీటి ద్వారా దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో డ్రైడే చేపట్టి, పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

రాజాం: పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు జోరుగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మేదరవీధిలో క్లోరినేషన్, బ్లీచింగ్ చల్లే కార్యక్రమం చేపట్టారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వర లక్షణాలతో బాధపడితే అశ్రద్ధ చేయకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లి, వైద్యులను సంప్రదించాలని కోరారు.